ఆ యుద్ధ భీభత్సంలో 'చిన్ని' ఒక్కడే తక్కువ అప్పటిదాకా. వాడు కూడా లేచి రావడంతో ఆ లోటూకూడా తీరిపోయింది. "అమ్మా.... అమ్మా" అంటూ వాడు ఏడ్చుకుంటూ వొచ్చి తల్లి ని కావిలించుకున్నాడు.

"లేచావా నాన్నా?" అని అరుణ వాణ్ణి దగ్గిరికి తీసుకోబోయి ఆగింది.

"అమ్మా....దొడ్డికొస్తోందే.... తీసికెళ్ళూ....అమ్మా!....తీసికెళ్ళూ తొందరగా రా."

అరుణ తాపీగా అంది. "ఇవ్వాళ ఆదివారం కదమ్మా! ఆడవాళ్ళకి సెలవన్నమాట-ఇవ్వాళ నేను ఏ పనీ చెయ్యను నాన్నా!"

"ఆదివారంకూడా దొడ్డి కొచ్చేస్తోందే అమ్మా!" అంటూ చిన్నిగాడు కాళ్ళు భూమిమీద అన్చుకుంటూ నిట్టలు తొక్కడం మొదలెట్టాడు.

అరుణ బెంబేలు పడలేదు. "నాన్నని తీసికెళ్ళమనమ్మా" అని కుమారుడికి మార్గం చూపించి, ఆ మాట తనుకూడా భర్తగారితో చెప్పింది. —"ఇదుగో, మిమ్మల్నే....వీణ్ణి దొడ్డికట....తీసికెళ్ళండి! తొందరగా తీసి కెళ్ళండి. లేకపోతే ఇక్కడే కూచుంటాడు. తర్వాత మీరే ఎత్తాలి. తర్వాత మీ ఇష్టం!" అని ఆ సమస్యని అతని ఇష్టానికే వదలేసి, మళ్ళీ కుమారుడితో—

"నాన్నతోటే కడిగించుకోమ్మా! రా, రా—అని నన్ను పిలవకూ" అని మళ్ళీ బోధించింది.

ప్రసాద్ వొకటే ఆశ్చర్యపడిపోతూ- "ఏవిటీ, నువ్వు పిల్లాడి పని కూడా చెయ్యవా? అదీ ఇంటి పనేనా?" అని కొరకొరా చూశాడు.

అరుణ కించిత్తుకూడా బెదరకుండా- అఁ....అదీ ఇంటిపనే పిల్లల్ని పెంచడం ఇంటి పని ఎందుకాకూడదూ? ఇవాళ నేను ఏ పనీ చెయ్యను"అని మళ్ళీ చెప్పేసింది.

"చిన్ని నీ పిల్లాడు కాదా?" అని భర్తగారు రెట్టించాడు.

"ఆరు రోజులే, నా పిల్లాడు. ఆదివారం నా పిల్లాడు కాడు" అని భార్యకూడా రెట్టించింది.

"అబ్బెబ్బే! ఆ కుక్కరు అసలు పనే చెయ్యదుసార్! ఎప్పుడో తీసి మూల పడేశాం సార్!"

"మూలనించి తీసి బాగుచేయించూ! సమస్య తీరిపోదూ?"

"అయ్యయ్యో....!అదీ....మరీ...."

గవర్నమెంటుగారు గొంతు తగ్గించి గుసగుసలాడారు- "ఇక్కడ పుల్లతీసి అక్కడా, అక్కడ పుల్లతీసి ఇక్కడా పెట్టండయ్యా! లేకపోతే మా బిల్లేం కావాలి?"

"అయ్ పుల్లలు ఇటూ అటూ పెట్టిస్తేనే వంట అయిపోతుంది సార్?"

"అబ్బా, ఈ కుర్రాళ్ళకి తెలివే వుండడంలేదు.... చూడూ, నీ నీ పేరేంటన్నావ్?"

"వెంకట శ్రీలక్ష్మి వాసుదేవ నాగేస్రావండీ. ఇంటిపేరు కూడా చెప్పమంటారా సార్?"

"వొద్దొద్దు అంత పేరు పిలవలేనుగానీ, నీ ఆరోగ్యం మరీ అంత మంచిదా? ఎప్పుడూ ఏ నెప్పులూ రానే రావా? తలనెప్పో, మెడనెప్పో, పంటినెప్పో....తుంటి నెప్పో...."

"అబ్బే, ఏ నెప్పులూ...."

"ఆఁ తెలిసింది సార్! అర్థమైంది సార్! థాంక్యూ సార్! నా ఓటు మీకే సార్!" అనేసి వాసు ఫోన్ ఠకీమని పడేశాడు. 'ఇప్పుదేవొస్తా, ఇప్పుదేవస్తా' అంటూ బైటికి పరుగు లంకించుకున్నాడు.

'అదేమిటి? అదేమిటి? ఎక్కడికి పోతున్నాడు?' అని అందరూ హాహాకారాలు చేస్తోండగానే ఏదో కాయితం ఎగనేసుకుంటూ వొచ్చి కమల ముందు వాలాడు— "ఇదిగో చూసుకో! డాక్టర్ స....ర్టి.... ఫి....కె....ట్....! నాకు తల నొప్పి! కడుపునొప్పి! మెడనొప్పి! మోకాళ్ళ నొప్పి! శిలమండల నొప్పి! వొళ్ళంతా వొకటే నొప్పులు! మనసు కూడా ఏం బాగోలేదు. డాక్టరు ఈ రోజంతా రెస్టు తీసుకోవాలన్నాడు" అంటూ ఆ కాయితం కమల మొహం మీద ఆడించాడు.

"ఆలోచిస్తే మీకు తెలీదూ? పెద్దొదినా! నువ్వు చెప్పు. 'ఆడా మగా సమానులే' అని నువ్వు నిజంగానే అనుకుంటావా?"

"ఎందుకు అనుకోను వేణూ! అందరూ ఒకటే. అందరూ మనుషులే."

"మరి ఇంటి పనికే అంకితమై వుంటానని ఎందుకు వొప్పుకుంటు న్నావు?"

"అలా నే నెప్పుడొప్పుకున్నాను?"

"ఇంటిపని నించీ వారానికి ఒకరోజు సెలవు అడగడం అంటే 'మిగతా 6 రోజులూ నేనే చేస్తాను. అది నా బాధ్యతే' అని ఒప్పుకోడం కాదా?"

అరుణ తెల్లబోయి తికమక పడింది.

"వుద్యోగం చేస్తోన్న కమలకూడా అలాగే అడుగుతోందిగా మరీ?"

"కమల వదిన మరీ తప్పు చేస్తోంది. చిన్నన్నయ్యని ఇంటి పనులు రోజూ చెయ్యాలని డిమాండ్ చెయ్యడానికి కమల వదినకి పూర్తిగా హక్కు వుంది. అలాంటి హక్కు నీకు అంత పూర్తిగా వుండదు. తనకి ఏ హక్కు వుందో చిన్న వదినకీ తెలీదు: నీకు ఏ హక్కు లేదో నీకూ తెలీదు. బైటపని చేసే ఆడవాళ్ళ పరిస్థితీ, చెయ్యని ఆడవాళ్ళ పరిస్థితీ పూర్తిగా ఒకే రకం కాదు. అయినా ఒకరోజు సెలవు పోరాటం వుద్యోగాలూ చేసే స్త్రీల పరిస్థితికి పనికిరాదు. చెయ్యని స్త్రీల పరిస్థితికీ పనికి రాదు. అసలు 'ఒకరోజు సెలవు' ఆలోచనే తప్పు.

"నాకు రెండంటే రెండు నిమిషాలు టైము ఇచ్చి ఓపిగ్గా వింటారా?"

"అయ్యో! చెప్పు వేణూ! అందుకేకదా అడుగుతున్నాం...." అన్నారు వదినలు.

"మొగాళ్ళకి బైట పనీ, ఆడవాళ్ళకి ఇంటిపనీ-

అని ఏనాటి నించో సాగుతోంది కదా? పెద్ద వదినా శకుంతల త్తయ్యా అసాంప్రదాయానికే లోబడతామంటున్నారు. ఎప్పుడూ

నేను. సాయంత్రానికి కావలసిన బట్టలన్నీ వుతికేస్తాను.

శకుంతల పిన్నీ! నువ్వు ఇంటికెళ్ళి, పనులు చేసుకుని తొందరగా వచ్చెయి!

వేణూ! నువ్వు స్నానం చేసేసి ఏదన్నా చదువుకో! ఇంక నీకు సెలవ్!

అత్తయ్యా! మీరు మావయ్య స్నానం సంగతి చూడండి! తర్వాత చిన్నిగాడికి కూడా నీళ్ళు పోసేసి మీరూ స్నానం చెయ్యండి!

కమలా! చిన్నికి కూడా చిన్న చీపురియ్యి! నీ వెనకాల వుంచుకుని వాడికి కూడా వూడ్చడం నేర్పు!

అందరికీ ఆర్డర్లు జారీ అయ్యాక ఎవరి పనిలోకి వాళ్ళు చకచకా కదిలారు.

అన్నపూర్ణమ్మ చిన్న కొడుకుని బతిమాలుతోన్నట్టు— "నాయనా వేణూ! నీకు కాస్త ఖాళీయేగా? కాస్త ఆ దీపం పెమ్మాలు తోమిపెడుదూ! స్నానం చేసివొచ్చి దీపం వెలిగించుకుంటానూ!" అని దీర్ఘం తీసింది.

వేణూ తల తిప్పేసి—"నేను నాస్తికుణ్ణని తెలీదూ నీకు? పూజలూ గీజలూ 'ఇంటి పని'లో భాగం కాదు. నేను చెయ్యను. నువ్వుకూడా మానెయ్యడం మంచిది! ఎన్నాళ్ళు వుంటావు అమ్మా. ఇంత మూర్ఖంగా? అందరూ మారినా నువ్వు మారవా? ఆ నూనెలూ అవీ ఎందుకు వృధా చేస్తావు?" అనేసి వెళ్ళిపోయాడు.

"ఏవిటో అన్నిటికీ మంచివాడివే - దీనికే వొస్తుంది తిక్క నీకు" అనేసి సంతృప్తిపడింది అన్నపూర్ణమ్మ.

అరుణ కొడుకుని పిల్చి "నాన్నా! పిన్ని దగ్గర వూడ్చడం నేర్చుకోమ్మా!"

తర్వాత నాయనమ్మతో నీళ్ళు పోయించుకో! నాన్నా తాతయ్యా అన్నం వొండేస్తున్నారుగా? అప్పుడు తినేద్దువు గానీ!" అని ముద్దుగా చెప్పింది.

